ముసురుతోనే సరి..

- జిల్లాలో భారీ వర్షాలు కరువు
- గత ఏడాది ఇదే సమయంలో మత్తడి దుంకిన చెరువులు, కుంటలు

చీటకోడూరు రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న డీసీపీ

జనగామ, జూలై 20 (నమస్తే తెలంగాణ) : జిల్లా రైతులను ముసురు వానే మురిపిస్తున్నది..వర్షాకాలం సీజన్ ప్రారంభమైన తర్వాత ఇప్పటి వరకు భారీ వర్షం కురవ లేదు..దీంతో చెరువులు, కుంటల్లోకి నీరు చేరకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా ముసురు కురుస్తుండడంతో మెట్ట పంటలకు జీవం వచ్చింది. శనివారం జిల్లాలోని అన్ని మండలాల్లో 128.6 మి.మి వర్షం కురవగా, జిల్లా సగటు వర్షపాతం 10.7 మి.మీ నమోదైంది. గతేడాది ఇదే సమయంలో ఎక్కడ చూసినా నీళ్లే కనిపించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. భారీ వర్షాలతో చెరువులు, కుంటల్లోకి నీళ్లు చేరాయి. దేవాదుల రిజర్వాయర్లలోకి వరదనీరు చేరింది. ఈ నేపథ్యంలో వచ్చే రెండురోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాలతో దేవాదుల రిజర్వాయర్లు, చెరువులను శనివారం నీటిపారుదలశాఖ అధికారులు సందర్శించారు. జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అర్బన్ సీఐతో కలిసి రంగప్పచెరువు, చీటకోడూరు రిజర్వాయరు, లోలెవల్ కల్వర్టులను పరిశీలించారు.

జిల్లాలో వర్షపాతం వివరాలు

మండలం	వర్షపాతం మి.మీ
చిల్పూరు	14.2
లింగాలఘనపురం	11.2
జనగామ	7.2
నర్మెట	4.8
బచ్చన్నపేట	4.2
కొడకండ్ల	15.4
తరిగొప్పుల	7.2
దేవరుప్పుల	7.4
స్టేషన్‌ఘన్‌పూర్	13.0
రఘునాథపల్లి	14.2
పాలకుర్తి	19.6
జఫర్‌గఢ్	10.2
మొత్తం వర్షపాతం	**128.6**
సగటు వర్షపాతం	**10.7**

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

దాతల సహకారం వెల కట్టలేనిది

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

లింగాలఘనపురం, జూలై 20 : విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం వెల కట్టలేనిదని వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. లింగాలఘనపురం, బచ్చన్నపేట, దేవరుప్పుల మండలాలకు చెందిన నాలుగు వేల మంది విద్యార్థులకు రూ.10లక్షల విలువైన 25వేల నోట్‌బుక్స్‌ను లింగాలఘనపురం హైస్కూల్ ఆవరణలో శనివారం ఆయన అందించారు. వీటిని శ్రీసత్యసాయి అన్న ట్రస్ట్, చిర్రసాయిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో అందించారు. హైస్కూల్ హెచ్ఎం మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సిరెడ్డి మాట్లాడుతూ కల్నల్ నరేందర్‌రెడ్డి నాడు దేశంకోసం, నేడు పేద విద్యార్థుల కోసం అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దాత కళ్లెం నరేందర్‌రెడ్డి, డీఈవో రాము, డీసీడీవో గౌసియాబేగం, ఏఎంవో శ్రీనివాస్, లింగాలఘనపురం, దేవరుప్పుల, బచ్చన్నపేట నోడల్ ఆఫీసర్లు విష్ణుమూర్తి, కళావతి, వెంకటేశ్, మల్లికార్జున్, శ్రీలత, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : బమ్మెరలో అక్షరాభ్యాసం చేయిస్తున్న టీచర్లు

స్టేషన్‌ఘన్‌పూర్ : మీదికొండలో అక్షరాభ్యాసం

జఫర్‌గఢ్ : టీబీతండాలో అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లులు

అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దాలి

- చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ఇవ్వాలి
- అధికారులకు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశం

బచ్చన్నపేట : చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

బచ్చన్నపేట, జూలై 20 : అంగన్‌వాడీ కేంద్రాలను ఆరోగ్య కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేలా పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని కొన్నె అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్రీ స్కూల్‌కు సంబంధించి కార్నర్స్, బ్యాగులు, ఆటపాటలు, కథలపై చిన్నారులు ప్రదర్శన ఇవ్వగా ఆయన తిలకించారు. కలెక్టర్ మాట్లాడుతూ మూడేళ్ల లోపు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లోనే చేర్పించాలన్నారు. చిన్నారుల ఎత్తు, బరువును ప్రతి నెలా పర్యవేక్షించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. చిన్నారులను ఇంటి వద్దనే భోజనం చేయించి అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిస్తే ఇక్కడ పౌష్టికాహారం అందించాలన్నారు. టీచర్లు ఎప్పటికప్పుడు రికార్డులు అప్‌డేట్ చేయాలన్నారు. పోషన్ ట్రాకర్ యాప్‌లో పిల్లల హాజరు, స్టాకు, గ్రైర్హాజరు వివరాలను పొందుపర్చాలన్నారు. పూర్వ ప్రాథమిక విద్య ప్రతి చిన్నారికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందులో భాగంగానే జిల్లా స్థాయిలో అన్ని అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇప్పించామన్నారు.

ఆదర్శ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. టెన్త్, ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు వచ్చేలా బోధించాలని ఉపాధ్యాయులను ఆయన ఆదేశించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో డీఈవో రాము, జీసీడీవో గౌసియాబేగం, జిల్లా సంక్షేమాధికారి జయంతి, తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, సీడీపీవో రమాదేవి, సూపర్‌వైజర్లు కవిత, మనోరమ, అంగన్‌వాడీ టీచర్లు మినలాపురం ఉషారాణి, విజయ పాల్గొన్నారు. స్థానిక అంజయ్యనగర్, లింగంపల్లి, పడమటికేశ్వాపూర్, బండనాగారం, కొడవటూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో టీచర్లు కవిత, కౌసల్య, లక్ష్మి, భాగ్యలక్ష్మి, విజయ, జ్యోతి, రజిని, వనజ, బాలమణి, రజిత, కమల, రాములమ్మ, విజయలక్ష్మి, ప్రేమలత, ప్రేమలక్ష్మి, డాక్టర్ శరత్‌కుమార్, ఏఎన్ఎం జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు నరేశ్, అనిల్‌రాజ్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బీ మల్లేశ్వరి తెలిపారు. శనివారం మండలంలోని బమ్మెర అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభాస్యం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రెండున్నరేళ్లున్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ 30మంది పిల్లలకు పలకలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలోని రేగడితండా శివారు టీబీ తండా, రఘునాథపల్లి, తమ్మడపల్లి(జి), సాగరం, తిమ్మంపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ టీచర్లు విజయ, సరస్వతి, సుగుణ, ఎల్కలంటి రేణుక, రాజ్యలక్ష్మి, విజయ రాణి, నిర్మల, ఆయాలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని శివునిపల్లి, మీదికొండలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట'లో భాగంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దివ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల మానసిక ఎదుగుదలకు దోహదపడుతాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, అరుణ, అనురాధ, శోభ, ఉపేంద్ర, సరోజన, స్వరూప, పూజారి మోహన్‌శర్మ పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండలంలోని ధర్మగడ్డ తండా జీపీ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులకు శనివారం అక్షరాభ్యాసం చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ చిన్నారులు పౌష్టికాహారం వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఏఎన్ఎం జ్యోతి, మహిళా సంఘం సభ్యులు మంగమ్మ, జ్యోతి, ఆశ కార్యకర్తలు ఏలేంద్ర, విజయ, అంగన్‌వాడీ టీచర్లు, స్వరూపారాణి, సుజాత, ఆయా నాగమణి పాల్గొన్నారు

నర్మెటలో..

నర్మెట : మండలంలోని మచ్చుపహాడ్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతాదేవి ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఆటపాటల ద్వారా మెరుగైన విద్యా బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బండారు యాకయ్య, అమ్మ పాఠశాల కమిటీ చైర్మన్ మమత, అంగన్‌వాడీ టీచర్లు రాధిక, ఆయా కవిత పాల్గొన్నారు.

తరిగొప్పలలో..

తరిగొప్పుల : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంత కోరారు. శనివారం మండలంలోని సోలిపురంలో చిన్నారులతో ఆమె అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడారు. అంగన్‌వా డీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండలంలోని లక్ష్మి తండా శివారు రామచంద్రగూడెం, శ్రీమన్నారాయణపురంలోని ఆంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులతో కలిసి చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు గొట్టం మంజుల, కుమ్మరికుంట్ల శోభ, గుమ్మడివెల్లి రమాదేవి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

'నిరుద్యోగుల సమస్యలపై సర్కారు నిర్లక్ష్యం'

బచ్చన్నపేట, జూలై 20 : నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని బీజేపీ మండల అధ్యక్షుడు బంగారు మహేశ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద చేపట్టిన ఆందోళనకు తాము వెళ్తుంటే పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయని సీఎం రేవంత్‌రెడ్డిపై వ్యతిరేకత పెరుగుతున్నదన్నారు. కార్యక్రమంలో కక్కెర్ల గణేశ్, భాస్కర్, రాజశేఖర్, రాజు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థులు

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

నర్మెట, జూలై 20 : మండలంలోని వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-1992 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.11వేల విలువైన నోట్‌బుక్స్‌ను శనివారం విద్యార్థులకు పంపిణీ చేశారు. 6నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీటిని అందించారు. పూర్వ విద్యార్థుల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమవంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ఐలయ్య, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, శ్యామల్‌ఆనంద్, తిరుమల్‌రెడ్డి, రాకేశ్, పూర్వ విద్యార్థులు చుంచు రాజు, యాకూబ్, నర్సింహులు, దామెర శ్రీను, మదార్ పాల్గొన్నారు.

అంబటి అంజయ్యను సన్మానిస్తున్న విద్యార్థులు

ప్రధానోపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు

దేవరుప్పుల, జూలై 20: స్థానిక ప్రాథమిక పాఠశాలలో తొమ్మిదేళ్లుగా హెచ్ఎంగా విధులు నిర్వర్తించిన అంబటి అంజయ్య బదిలీ అయిన నేపథ్యంలో శనివారం వీడ్కోలు పలికారు. హెచ్ఎం ఉమారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సత్కరించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ మల్లమ్మ, మాజీ ఎంపీటీసీ తోటకూరి రేణుకాకిష్టయ్య, ఎస్సీ కాలనీ పాఠశాల హెచ్ఎం విజయ, ఉపాధ్యాయులు స్వప్న, ప్రవీణ్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చాలి

దేవరుప్పుల, జూలై 20: ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చాలని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యం లో శనివారం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. సంఘం మండల అధ్యక్షుడు నర్ర సోమశేఖర్, దేవరుప్పుల సొసైటీ అధ్యక్షుడు బొందుగుల సోమయ్య మాట్లాడుతూ బీసీ డీ నుంచి 'ఏ' మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు కాశబోయిన మల్లేశ్, నిమ్మల గణేశ్, తునికి అంజయ్య, బోనగారి మారయ్య, బొందుగుల యాదయ్య, బొజ్జం యాకయ్య, జలేందర్, సత్తయ్య, యాదయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : ముదిరాజ్‌లను నుంచి బీసీ 'ఏ'లో చేర్చాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ నిమ్మల స్వామి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జనగామలో తహసీల్దార్ వెంకన్నకు ఆయన వినతిపత్రం అందజేశారు. మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణీ చేసినట్లుగానే ముదిరాజ్ కార్పొరేషన్‌కు రూ. వెయ్యి కోట్లు కేటాయించాలని కోరారు. నాయకులు తమ్మలి పరశురాములు, గడ్డం ప్రభాకర్, మచ్చ రమేశ్, గువ్వల ఉప్పలయ్య పాల్గొన్నారు.

కాశీ విశ్వనాథ ఆలయ అభివృద్ధికి విరాళం

విరాళం అందిస్తున్న ఉప్పుగళ్ల రవీందర్

నర్మెట, జూలై 20: మండల కేంద్రంలోని కాశీవిశ్వనాథ శివాలయ అభివృద్ధికి మండల కేంద్రానికి చెంది న ఉప్పుగళ్ల రవీందర్ విరాళం ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డికి రూ.50,116 అందించారు. నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాశీ విశ్వనాథ ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు, దాతలు ముందుకు రావాలని కోరారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ

జఫర్‌గఢ్, జూలై 20 : మండలంలోని తిమ్మంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయు డు రామానుజన్ సొంత ఖర్చులతో స్పోర్ట్ దుస్తులను అం దించారు. శనివారం హెచ్ఎం తిరుమలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం షారోన్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనిత, విద్యా కమిటీ మాజీ చైర్మన్ మహదేవ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు హ్యాండ్‌వాష్ బాటిళ్లు..

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని ఏడు అంగన్‌వాడీ కేంద్రాలకు శనివారం పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్ హ్యాండ్‌వాష్ బాటిళ్లు, శానిటైజర్లు అందించారు. ఎంపీడీవో రఘురామకృష్ణ ఆదేశాల మేరకు అందించినట్లు ఆయన తెలిపారు. చిన్నారులు చేతులు శుభ్రం చేసుకునేందుకు వీటిని వినియోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మనోహర, అంగన్‌వాడీ టీచర్లు కవిత, వనజ, విజయ, కౌసల్య, జ్యోతి, రజిని, బాలమణి, పస్తం లక్ష్మి, పర్వతం భాగ్యలక్ష్మి, ఆయా తేలుకంటి రాజేశ్వరి, బిల్‌కలెక్టర్ మురళీ పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ అందజేత..

జఫర్‌గఢ్, జూలై 20 : మండలంలోని హిమ్మత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీ వెళ్లిన ఉపాధ్యాయులు మైక్‌సెట్‌ను బహుకరించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం మంగు జయప్రకాశ్‌కు రూ.16 వేలు విలువైన మైక్‌సెట్‌ను అందించారు. హెచ్ఎం మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన నక్క కుమార్, పోలెపల్లి లక్ష్మణ్, ఎండీ సలావుద్దీన్, పుప్పాల సుమలత విధి నిర్వహణలో స్ఫూర్తి దాయకంగా నిలిచారన్నారు. మాజీ సర్పంచ్ తాటికాయల అశోక్, మాజీ ఎంపీటీసీ యార నీలమ్మా సోమిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రాపర్తి రమ, పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతుకు తీవ్ర గాయాలు

గాయపడిన గంగు

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 20 : విద్యుత్ షాక్‌తో రైతుకు తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని జిట్టగూడెం తండా శివారు నారా యణలొద్ది తండాలో శనివారం జరిగింది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బానోత్ గంగు పొలం వద్దకు వెళ్తుండగా విద్యుత్ వైర్లు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్న విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరి చేయకపోవడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు లైన్‌మెన్ సురేందర్‌రెడ్డి, ఏఈ చంద్ర మోహన్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తాం

- అర్హులైన రైతులకు పంటరుణాల మాఫీ అమలు చేస్తాం
- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్లు, అధికారులు

జనగామ, జూలై 20 (నమస్తే తెలంగాణ) : రైతు రుణాల చెల్లింపులో చిల్పూర్ మండలం మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో రైతులకు అందిస్తున్న పంట రుణాలమాఫీని అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత బ్యాంకు, మండల వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ మల్కాపూర్ బ్యాంక్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యతో మొదటి విడుత రూ.లక్ష లోపు రుణాల మాఫీ కొందరికే వచ్చాయని ఆందోళన చెదారని తెలిపారు. సాంకేతిక సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతులందరికీ రుణమాఫీ అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియను ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించి లబ్ధిదారులకు అండగా నిలవాలన్నారు. సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో తెలిసేలా వ్యవసాయ శాఖ, బ్యాంకులు, మండల స్థాయి అధికారులు 12 మండలాల వారీగా వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కువమంది రుణమాఫీ ఉన్న గ్రామాలను ప్రాతిపదికగా తీసుకొని పరిష్కరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.

జిల్లాలో రూ.149.35 కోట్లు మాఫీ

జిల్లాలో మొదటి విడుతలో 26,373 మంది రైతు కుటుంబాలకు చెందిన ఖాతాల్లోకి రూ.149.35 కోట్ల రుణ మాఫీ సొమ్మును ప్రభుత్వం జమ చేసిందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 10,927 రైతు కుటుంబాలకు, జనగామ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 7,373 రైతు కుటుంబాలకు, పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన మూడు మండలాల్లో 8,073 రైతు కుటుంబాలకు చెందిన ఖాతాల్లోకి నగదు జమ చేశారని తెలిపారు. జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం రూ.233.33 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు..

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమీక్ష

జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై కలెక్టరేట్‌లో శనివారం మానిటరింగ్ కమిటీ సమీక్షించింది. ఈసందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 14 అట్రాసిటీ కేసులు నమోదైతే అందులో జనగామ నియోజకవర్గానికి చెందినవి 10, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన నాలుగు కేసులను త్వరగా పరిష్కరించాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ప్రతినెల 30న పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని, ప్రతి మూడు నెలలకోసారి జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమీక్ష జరపాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి కే దయానందరాణి, డీసీఎస్‌వో రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డీఈవో రాము, పోలీసు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

సివిల్స్‌కు ఎంపికైన ప్రణయ్‌కుమార్‌కు సత్కారం

ప్రణయ్‌కుమార్‌కు జ్ఞాపిక ఇస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

రఘునాథపల్లి, జూలై 20 : యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో విజయం సాధించి ఐఏఎస్‌కు ఎంపికైన మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రణయ్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి సత్కరించారు. తెలంగాణకు చెందిన వారిని ప్రోత్సహించాలనే ధ్యేయంతో శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో సివిల్స్‌కు ఎంపికైన వారిని సన్మానించారు. మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రణయ్‌కుమార్‌ను సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ప్రణయ్‌కుమార్‌ను స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

చేర్యాల మార్కెట్ డైరెక్టర్‌గా పోషిరెడ్డి

తరిగొప్పుల, జూలై 20 : సిద్దిపేట జిల్లా చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మండల కేంద్రానికి చెందిన అర్జుల పోషిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా పోషిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చేర్యాల మార్కెట్ కమిటీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తనకు మార్కెట్ కమిటీలో అవకాశం కల్పించేందుకు కృషి చేసిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సర్కారు ప్రతిపాదన సరికాదు : యూటీఎఫ్

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 20 : అంగన్‌వాడీ కేంద్రాలను ప్లేస్కూల్స్‌గా మార్చి మూడో తరగతి వరకు నిర్వహించాలని సర్కారు ప్రతిపాదించడం సరైంది కాదని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడో తరగతి వరకు బోధించడం వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతపడుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలని ఆయన కోరారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 20 : కొత్తగా పట్టాదారు పాస్‌బుక్స్ పొందిన రైతులు ఈ నెల చివరి నాటికి రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏవో చంద్రన్‌కుమార్ సూచించారు. శనివారం ఆయన మాట్లాడారు. గత సంవత్సరం ఆగస్టు 10 తర్వాత కొత్తగా పాస్‌బుక్ పొందిన రైతులు ఈ నెల చివరి నాటికి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారానికి పట్టాదారు పాస్‌బుక్, నామిని ఆధార్ కార్డు ప్రతులను జతచేయాలని ఆయన కోరారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న స్థానికులు

మృతుడి కుటుంబానికి గ్రామస్తుల చేయూత

పాలకుర్తి, జూలై 20: వావిలాలక